రామన్నపేటకు మహర్దశ

- సెంట్రల్‌లైటింగ్, రోడ్ల విస్తరణకు రూ.8.50కోట్లు మంజూరు
- మారనున్న పట్టణ రూపురేఖలు


రామన్నపేట పట్టణంలో నాలుగులేన్లుగా మారనున్న చిట్యాల-భువనగిరి రోడ్డు


విస్తరించనున్న సుభాష్ చౌరస్తా

రామన్నపేట : రామన్నపేట పట్టణ రోడ్ల విస్తరణకు మోక్షం లభించింది. నకిరేకల్ ఎ మ్మెల్యే చిరుమర్తి లింగయ్య చొరవతో పట్టణ సుందరీకరణలో భాగంగా రోడ్డును వెడల్పు చేసేందుకు రూ.8.50కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రోడ్డు వెడల్పుతో రామన్నపేట పట్టణ రూపు రేఖలు మారనున్నాయి. దీంతో పట్టణ ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

నాలుగులేన్లుగా విస్తరణ..
రామన్నపేట పట్టణకేంద్రంలో చిట్యాల–భువనగిరి, సుభాష్ రోడ్డు విస్తరణతో పాటు సెంట్రల్‌లైటింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం రూ. 8.50కోట్లను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. చిట్యాల- భువనగిరిరోడ్డు మార్గంలో 35/6 కి.మీ నుంచి 37 కి.మీ వరకు రోడ్డును నాలుగులేన్లుగా విస్తరించనున్నారు. అదే విధంగా నిత్యం రద్దీగా ఉండే సుభాష్ రోడ్డు (రామన్నపేట–అమ్మనబోలు మార్గం)ను 0/0 కి.మీ నుంచి 0/5 కి.మీ వరకు నాలుగు లేన్లుగా విస్తరించి సెంట్రల్‌లైటింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయనున్నారు.

తీరనున్న ఇబ్బందులు
రామన్నపేట 1956 వరకు మున్సిపాలిటీగా ఉండేది. 1985 వరకు 100కుపైగా గ్రామాలకు తాలుకా కేంద్రంగా, 2009 వరకు నియోజకవర్గకేంద్రంగా ఉండేది. మండల వ్యవస్థరాకతో తాలుకా కేంద్రం, డిలిమిటేషన్‌లో బాగంగా అసెంబ్లీ రద్దయింది. అప్పటి నుం చి కేవలం గ్రేడ్–2 గ్రామపంచాయతీగా కొనసాగుతుంది. రామన్నపేట మీదుగా చిట్యాల–భువనగిరి వెళ్లే రహదారి ఉండడంతో నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ రహదారిగా ఇరుకుగా ఉండడంతోపాటు ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. రోడ్డు విస్తరిస్తే ప్రజలకు ట్రాఫిక్ తిప్పలు తప్పనున్నాయి.

సంతోషంగా ఉంది



రామన్నపేట పట్టణంలో రోడ్ల విస్తరణకు నిధులు మంజూరు కావడం సంతోషంగా ఉంది. రోడ్డు విస్తరణతో రామనన్నపేట స్వరూపం మారుతుంది. రోడ్డు విస్తరణపనులకు అందరు సహకరించాలి.
–ఆకవరపు మధుబాబు, మాజీసర్పంచ్ రామన్నపేట

ఎమ్మెల్యే చొరవతోనే నిధులు



రామన్నపేట పట్టణ అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. పట్టణ అభివృద్ధికి కోటికి పైగా నిధులు మంజూరు చేయించి సీసీరోడ్లతో పాటు పలు అభివృద్ధి పనులు చేశారు. రోడ్డు విస్తరణతో పట్టణ రూపురేఖలు మారనన్నాయి.
–గొరిగె నర్సింహ, ఎంపీటీసీ, రామన్నపేట

ప్రతి సమస్య పరిష్కరిస్తా



రామన్నపేట పట్టణం స్వంత గ్రామంగా భావిస్తాను. పట్టణ ప్రజలు ప్రతి ఎన్నికల్లో నన్ను ఆదరించి అక్కున చేర్చుకున్నారు. పట్టణంలో నెలకొన్న ప్రతి సమస్యపై అవగాహన ఉంది వాటన్నింటిని పరిష్కరించేందుకు కృషి చేస్తాను.
–చిరుమర్తి లింగయ్య, ఎమ్మెల్యే

సంక్షేమ పథకాలతో ప్రజలకు భరోసా

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరి : తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలకు భరోసా కలుగుతుందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. అదివారం వలిగొండ మండలంలోని సంగెం గ్రామానికి చెందిన పలువురు నాయకులు ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు గడపగడపకు చేరుతున్నాయన్నారు. అనంతరం మండలంలోని అనంతారం గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు హరిబాబను పరామర్శించారు. బీఆర్ఎస్ మండట క మిటీ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ కొలుపుల అమరేందర్, ఎంపీపీ నరాల నిర్మల, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, జనగాం పాండు, వెంకటేష్, అబ్బగాని వెంకట్, రమేష్, మధుసూదన్‌రెడ్డి,, రాఘవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

చదువుల్లో రాణించాలి
భువనగిరి : విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించిన ప్రెసిడెన్సీ పాఠశాల వార్షికోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు విద్యతో పాటు అన్నిరంగాల్లో రాణించాలన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, సీతారామానుజన్, ప్రెసిడెన్సీ గ్రూప్ సంస్థల చైర్మన్ తీగల విజయలక్ష్మి, పాఠశాల డైరెక్టర్ మణిపాల్‌రెడ్డి, దిడ్డి బాలాజీ పాల్గొన్నారు.


బీబీనగర్ : క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

దుర్గామాత ఆలయంలో ఎమ్మెల్యే పూజలు
వలిగొండ : మండలంలోని పహిల్వాన్ పురం పరిధిలోని ఏడుమోట్ల బావి వద్ద శ్రీ కనక దుర్గమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ తుమ్మల వెంకట్ రెడ్డి, కొమిరెల్లి సంజీవ రెడ్డి, సోలిపురం సాగర్ రెడ్డి,కీసరి సతిరెడ్డి,తుమ్మల యుగంధర్ రెడ్డి,మాధవరెడ్డి, కస్తూరి సత్తయ్య, వట్టిపెళ్లి సత్తయ్య, లింగస్వామి, రాగిరూ బాలరాజు, ధనుంజయ్య, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి
బీబీనగర్: యువత క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాయరావుపేట గ్రామంలో ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రికెట్ పోటీలను ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ బొర్ర సతోషరమేష్, ఎంపీటీసీ విజయలక్ష్మి పాండురంగం, పీఏసీఎస్ డైరెక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

కొనసాగుతున్న దీక్ష


దీక్షలో పాల్గొన్న నాయకులు

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం చేయాలని డిమాండ్ చేస్తూ పొట్టిమర్రి వద్ద నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష కొనసాగుతుంది. 180 రోజులుగా కొనసాగుతున్న దీక్షకు ఆదివారం పరిసర గ్రామాల ప్రజలు తమ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బుడిగె రేణుక పెంటయ్య గౌడ్, బోగ గణేష్ కుటుంబ సభ్యులు, మాజీ ఎంపీటీసీ కౌసల్య, చిన్నపోచయ్య, కొమురయ్య, గుర్రం సిద్దిరాములు, ప్రభాకర్, కటుకం పెద్ద వెంకటేశం, ఎలగందుల శ్రీనివాస్, సామల భాస్కర్, బందిల యాదగిరి, శ్రీశైలం యాదవ్, బల్ల వెంకటేశం,కటుకం శ్రీనివాస్, బొమ్మ నరేష్, కటుకం నగేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

వలిగొండ : మండలంలోని సంగం గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన పలువురు యువకులు సర్పంచ్ కీసరి రాంరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో తుమ్మల వెంకట్ రెడ్డి,సురకంటి వెంకట్ రెడ్డి, ఉందాడి వెంకటేష్,కాసుల కృష్ణ,నాగరాజు,ఎస్ కె మగ్ధ, ఖురాన్,మదార్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

బొమ్మలరామారం : సేవాలాల్ బంజార మహారాజ్ మండల కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. సంఘం మండల అధ్యక్షుడిగా మాడవత్ శ్రీరాములు నాయక్, ప్రధాన కార్యదర్శిగా దీరావత్ రాజన్ నాయక్, ఉపాధ్యక్షులుగా దీరావత్ శంకర్ నాయక్, కుమార్ నాయక్, కార్యదర్శులుగా రాజు నాయక్, శ్రీను నాయక్,రవీందర్ నాయక్, కోశాధికారిగా ధీరావత్ లింగా నాయక్, సలహాదారులుగా వడ్త్య రమేష్ నాయక్, గౌరవ అధ్యక్షుడిగా దీరావత్ పాచ్యానాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మెగావత్ జైపాల్ నాయక్, సభ్యులుగా కోటేష్ నాయక్, శ్రీను నాయక్,కిస్టు నాయక్, బాల్ సింగ్ నాయక్,గణేష్ నాయక్,సంజీవ నాయక్, రాములు నాయక్‌లను ఎన్నుకున్నారు. గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు నూతన కమిటీ తీర్మానం చేశారు.

వాటర్‌ప్లాంట్ ప్రారంభం

ఆలేరురూరల్ : మండలంలోని పటేల్ గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్‌ను ఆదివారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అయిలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ నాయకుడిగా కాకుండా ప్రజా సేవకుడిగా ఉంటానన్నారు. నియోజకవర్గంలో బీర్ల ఫౌండేషన్ ద్వారా మరిన్ని సామాజిక సేవలను విస్తరిస్తామన్నారు. ఇప్పటికే 120 గ్రామాలలో ఢీ ఫ్లోరైడ్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశామన్నారు. నియోజక వర్గంలో అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ప్రతి ఇంటికి వాటర్ క్యాన్‌లు, బీర్ల ఫౌండేషన్ చేపట్టిన సేవా కార్యక్రమాల కరపత్రాన్ని అందజేశారు.

రజకబంధు ప్రకటించాలి


సమావేశంలో పాల్గొన్న రజకులు

బొమ్మలరామారం : రజక వృత్తిదారులను ఆదుకునేందుకు ప్రభుత్వం రజకబంధు ప్రకటించాలని మర్యాల రజక సంఘం అధ్యక్షుడు తూంకుంట గణేష్ అన్నారు. మండలంలోని మర్యాల గ్రామంలో ఆదివారం నిర్వహించిన రజక వృత్తిదారుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు వడ్లకొండ రమేష్, ప్రధాన కార్యదర్శి అనిల్, కార్యదర్శి సాయి, భాస్కర్, సుదర్శన్, కేశ నాగులు, మధు, మల్లేష్, భిక్షపతి, రామ్ లక్ష్మణ్, శ్రీకాంత్, వినోద్,బాబు, ఉపేందర్,వినయ్,ఈశ్వర్, సంజు పాల్గొన్నారు.

మాలమహానాడు అధ్యక్షుడిగా ప్రవీణ్



అడ్డగూడూరు : మండలానికి చెందిన ఎలిజాల ప్రవీణ్‌ను మాలమహానాడు తుంగతుర్తి ని యో జకవర్గ అధ్యక్షుడిగా ఎన్నియ్యారు. ఆదివారం హైదరాబాద్‌లో ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ నియమాకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల పక్షపాతి

భూదాన్‌పోచంపల్లి : బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని శివారెడ్డిగూడెం గ్రామానికి చెందిన వారాల స్ఫూర్తికి మంజూరైన రూ.2లక్షల ఎల్‌ఓసీని ఆదివారం బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ పీసర్ల మంజుల మహిపాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే సీఎం కేసీఆర్ ధ్యేయం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

మోత్కూరు : గ్రామాల అభివృద్ధే సీఎం కేసీఆర్ ధ్యేయమని ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ కిట్ పేరుతో 15 రకాల వస్తువులు, రూ.12 వేల నగదు ప్రభుత్వం అందజేయడంతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాలు పెరిగాయన్నారు. ఎకరాకు రూ.5 వేల చొప్పున చెల్లిస్తున్న రైతు బంధు పథకాన్ని ఐక్య రాజ్య సమితి కొనియాడిందన్నారు. రైతు బీమా పథకం కింద ఏ కారణం చేతనైనా రైతు మరణిస్తే రూ.5 లక్షలు ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. మోత్కూరు ప్రాంతానికి గోదావరి జలాలు తీసుక వస్తానని అన్నారు. రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో సుమారు రూ.1.50 కోట్లతో సీసీ రోడ్లు నిర్మించామన్నారు. సర్పంచ్ ఎలుగు శోభ అధ్యక్షతన జరిగిన సమ్మేళనంలో అడ్డగూడూర్ ఎంపీపీ దర్శనాల అంజయ్య, జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి ఎంపీటీసీ ఆకవరం లక్ష్మణాచారి, మోత్కూరు సింగిల్‌విండో చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, రచ్చ లక్ష్మినర్సింహ్మారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పేలపూడి మధు, రాంపాక నాగయ్య, ఉప సర్పంచ్ జోజప్ప, మేఘారెడ్డి, కె.ప్రభాకర్‌రెడ్డి, మాజీ సమితి అధ్యక్షులు కంచర్ల శంకర్‌రెడ్డి, ప్రముఖ శాస్త్రవేత్త అక్కెనపల్లి వాసుదేవరావు, ఎంపీడీవో పోరెడ్డి మనోహర్‌రెడ్డి, తహసిల్దార్ షేక్ అహ్మద్, వికలాంగుల సంస్థ జిల్లా అధ్యక్షులు కంచర్ల అంజిరెడ్డి, ఏఈలు హుస్సేన్, శ్రీనివాస్, వెంకటేష్, ఏవో స్వప్న, ఏఈఓ సైదులు, వెటర్నరీ ఏడీ మోతిలాల్, డాక్టర్ వల్లాల సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి


మోత్కూరు : సమావేశంలో మాట్లాడుతున్న చంద్రశేఖర్

మోత్కూరు : కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బయ్యని చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం మోత్కూరు మున్సిపల్ శక్తి కేంద్రాల బూత్ కమిటీ అధ్యక్షుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ సామాన్యులకు అందరికీ అందుబాటులో ఉందన్నారు. మధ్య తరగతి కుటుంబాలకు రాయితీలు కల్పిస్తూ సంక్షేమ రంగాలకు పెద్దపీట వేస్తుందన్నారు. ప్రతి కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం పథకాలను చేరవేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు బయ్యని రాజు, సజ్జనం మనోహర్, పోచం సోమయ్య, బొల్లేటి నరేష్, అంజయ్య, నల్ల మాశిరెడ్డి, ఎడ్ల రాము, కన్నె బోయిన కృష్ణ, పంజాల శ్రీను, వాసు, శివకోటి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి
యాదగిరిగుట్ట రూరల్: బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని చొల్లేరు గ్రామానికి చెందిన పలువురు నాయకులు ఆదివారం బీజేపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన కేంద్ర పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. బీఆర్ఎస్ వైఫల్యాలను ఎండగట్టి బీజేపీని బలోపేతం చేయాలన్నారు. కేసీఆర్ పాలనలో నిరుపేదలకు అన్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలు ఎవరికి అందడం లేదని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు రచ్చ శ్రీనివాస్, కాదూరి అచ్చయ్య, ఉప్పలయ్య, పుల్లె నరేష్, అంగిడి స్వామి తదితరులు పాల్గొన్నారు.


యాదగిరిగుట్ట రూరల్ : కండువా కప్పి ఆహ్వానిస్తున్న వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి
గుండాల : బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని బీజేపీ ఆలేరు నియోజకవర్గ కన్వీనర్ దరిగె శ్రీను అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ కమిటీలతో పాటు శక్తి కేంద్రాల స్థాయిలో కార్నర్ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మరాటి బీరప్ప, మధన్‌మోహన్‌రెడ్డి, విజయ్‌రెడ్డి, లక్ష్మణ్, రమేష్, చంద్రశేఖర్, దివాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా కల్యాణ మహోత్సవం


భూదాన్‌పోచంపల్లి : భక్తులకు తాళిబొట్టు చూపిస్తున్న అర్చకుడు


వలిగొండ : భక్తులకు తాళిబొట్టు చూపిస్తున్న వేదపండితులు

భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ కేంద్రంలోని శ్రీ మహామ్మాయిదేవి దేవాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీ మహామ్మాయిదేవి, పరమేశ్వరుల కల్యాణాన్ని కనులపండువగా నిర్వహించారు. ఉత్సవ మూర్తులకు పట్టు వస్త్రాలు ధరింపజేసి, మంగళవాయిద్యాలు, మంత్రోచ్చరణల మధ్య కల్యాణాన్ని వైభవంగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని తిలకించారు. అనంతరం రుద్రాభిషేకం, నైవేద్య నివేదన, భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ చేపూరు రామ్మోహనచారి, నందిగామ కృష్ణమాచారి, రాఘవేంద్ర చారి, ఎర్రోజు స్వామి, దేవరకొండ ఆనంద్‌చారి, చేపూరి ఎర్రోజు ప్రభాకరచారి, శ్రీనివాసచారి, దేవరకొండ అశోక్, గుంటోజు యాదగిరిచారి, బ్రహ్మచారి, మహేశ్, రవి, దేవాలయ అర్చకులు మహాంకాళి శ్రీనివాస్‌శర్మ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వేంకటేశ్వరస్వామి కల్యాణం
భువనగిరి : మండలంలోని రాయగిరి గ్రామ పరిధిలోని రైల్వే స్టేషన్ సమీపంలో శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు స్వామి, అమ్మవార్ల ఎదుర్కోలు కార్యక్రమాన్ని జరిపించారు. ఆలయం ఎదురుగా ఉన్న మెట్ల బావిని రంగులరంగుల, విద్యుత్ దీపాల అలంకరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, కౌన్సిలర్ అరుణ, సర్పంచ్ బాలనర్సింహ, మాజీ ఎంపీటీసీ హనుమంతు, నాయకులు ఎల్లేష్, యాదగిరిగుట్ట దేవస్థానం ఏఈఓ రమేష్, రామారావు, ప్రభాకర్, లక్ష్మీనర్సింహ, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో
వలిగొండ : మండలంలోని అరూర్ మధిర అప్పారెడ్డి పల్లెలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం వార్షిక బ్రహ్మోత్సవాలను నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీ సీతా సమేత శ్రీ రాముల వారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో తుమ్మల ప్రభాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కృపాకర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, కృష్ణార్జున్ రెడ్డి, వెంకట్ నర్సింహ రెడ్డి, వెంకట్ నారాయణ రెడ్డి, నర్సింహ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కొమురయ్య, నర్సింహ, లచ్చయ్య,లింగయ్య, వెంకటేశం,బద్రి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత


ఆర్థికసాయాన్ని అందజేస్తున్న భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు

చౌటుప్పల్ : ఇటీవల మృతిచెందిన మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు పాశం అంజయ్య, వల్లబోయిన నారాయణ కుటుంబ సభ్యులను ఆదివారం భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పరామర్శించారు. సంఘం తరపున రూ. 57వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో బాలరాజు, ఆంజనేయులు, యాదయ్య, గాలయ్య, వెంకటేష్, లక్ష్మయ్య, ముత్తయ్య, పెద్దిరెడ్డి గోపాల్, యాదయ్య, మల్లేష్, లింగస్వామి పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని కొండమడుగు గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న పంచాయతీ సిబ్బంది సయ్యద్ సాధత్ ఆలీని ఆదివారం బీఆర్ఎస్ నాయకులు వాకిటి శ్రీలతచంద్రశేఖర్‌రెడ్డి పరామర్శించి రూ. 5వేల ఆర్థిక సాయంతో పాటు నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గణేష్‌రెడ్డి, నాయకులు చీర అయిలయ్య, చంద్రశేఖర్, మున్నా పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన గీత కార్మికుడు తాటిపాముల ఎట్టయ్య మృతిచెందాడు. సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి ఆదివారం ఎట్ట మృతి దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు . అనంతరం రూ. 5వేల ఆర్థికసాయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి రూ. 10వేలు, జనసేన కార్యకర్తలు రూ.5వేల విరాళాన్ని అందజేశారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

భువనగిరిటౌన్ : మండలంలోని బస్వాపురం గ్రామానికి చెందిన ఎర్రబోయిన బుచ్చ య్యకు సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన రూ. 60వేల చె క్కును ఆదివారం సర్పంచ్ కస్తూరి మంజులశ్రీశైలం అందజేశారు. కార్యక్రమంలో రామచంద్రయ్య, కరుణతిరుపతి, శ్రీశైలం, చంద్రమ్మ పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రానికి చెందిన గీత కార్మికుడు సోమ సైదులు ఇటీవల తాటి చెట్టుపై నుంచి పడి మృతి చెందాడు. బీఆర్ఎస్ ప్రమాద బీమా చెక్కును ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా రంగనాయకస్వామి రథోత్సవం


పూజలు నిర్వహిస్తున్న డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పెద్దరావులపల్లి గ్రామంలోని శ్రీ భూనీళా సమేత శ్రీ రంగనాయకస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రథ ప్రతిష్ఠ, విమాన రథోత్సవం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం పూర్ణాహుతి, చక్రస్నానం, స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. రాత్రి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కాగా డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేశ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మట్ట బాలమణిసుదర్శన్, ఎంపీటీసీ చిలుక బుచ్చయ్య, ఉపసర్పంచ్ పరమేశ్, దేవాలయకమిటీ చైర్మన్ పెద్దబోయిన రామకృష్ణ, నాయకులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, జడల అంజయ్య, సంపత్, మోటె బాలకృష్ణ, ఎండీ లాయిక్, యాదయ్య, పెంటయ్య, శివ, బాలచందర్, మురళి, మెరుగు నరేశ్, లింగస్వామి, రాజు, మోటె కిషన్, రంగులు, అంజయ్య, గణేశ్ పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి


కరపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

వలిగొండ : ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మాటూరి బాలరాజు అన్నారు. ఆదివారం మండలంలోని వర్కట్‌పెల్లిలో భూ నిర్వాసితుల ఇంటింటికి వెళ్లి సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి పేరుతో చిన్న సన్నకారు రైతుల భూములు బలవంతంగా లాక్కోవాలని చూస్తున్నాయన్నారు. 2013 సంవత్సరం ప్రకారం భూ సేకరణ చేపట్టాలని, చట్టం ప్రకారం భూమి కోల్పోతున్న రైతులకు భూమికి భూమి ఇవ్వాలని, కేవలం నష్ట పరిహారం చెల్లించి చేతులు దులుపుకుంటున్నారనానరు. ప్రభుత్వం వెంటనే అలైన్‌మెంట్ మార్చి పాత అలైన్‌మెంట్ ప్రకారం భూసర్వే చేపట్టాలన్నారు. కార్యక్రమంలో మద్దెల రాజయ్య, సిర్పంగి స్వామి,ఈర్లపెల్లి ముత్యాలు, కవిడే సురేష్, మెట్టు రవీందర్ రెడ్డి, చేగురి రాములు పాల్గొన్నారు.

ఘనంగా ఆశ్రమ వార్షికోత్సవం

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని గుడిగుట్టలోని శ్రీ అన్నపూర్ణేశ్వరి ఆశ్రమ తృతీయ వార్షికోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో స్తవమ శ్రీరామకోటి–శ్రీలక్ష్మి శ్రీమద్ భగవద్గీత జ్ఞాన యజ్ఞం, రుద్ర హోమం చేశారు. శివస్వాములు మహాపడి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో దయానందగిరి స్వామిజీ, శంకరనంద స్వామిజీ, నిత్యానంద భారతి స్వామిజీ, నిర్మాలనందమాతాజీ, చైతన్య స్వామి, హరిహర సచ్చితానంద రామచంద్ర యోగీశ్వరులు, బ్రహ్మానందస్వామి పాల్గొన్నారు.

ప్రభుత్వ భవనాన్ని వినియోగంలోకి తేవాలి

భువనగిరిటౌన్ : పట్టణంలోని అర్బన్‌కాలనీలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనాన్ని వినియోగంలోకి తేవాలని వైఎస్ఆర్‌టీపీ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అతహార్ డిమాండ్ చేశారు. ఆదివారం నిరుపయోగంగా ఉన్న భవానాలను పరిశీలించారు. కార్యక్రమంలో వెంకటేష్, సాయినివాస్,ఆమెర్, రాకేష్,రేవంత్, సాయి, ప్రణయ్ పాల్గొన్నారు.

మాణిక్‌రావు ఠాక్రేను కలిసిన శ్రీకాంత్

భువనగిరిటౌన్ : కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల రాష్ట్ర ఇన్‌చార్జ్ మాణిక్‌రావు ఠాక్రేను ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఓబీసీ రాష్ట్ర కో ఆర్డినేటర్ బెండ శ్రీకాంత్ కలిశారు. కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు నూతి శ్రీకాంత్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే గువ్వల బాలరాజు దిష్టిబొమ్మ దహనం

వలిగొండ : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే గువ్వల బాలరాజు దిష్టిబొమ్మను ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఎస్పీ నాయకులు దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సుక్క శ్రీకాంత్, గుండు కృష్ణ,ఎడవెల్లి చందు, బద్దుల ప్రశాంత్, పోలేపాక విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

బీబీనగర్: మండలంలోని జంపల్లి గ్రామ పరిధిలోని మిషన్ తండాలో మిత్ర సేవాదళ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలను బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యామ్‌సుందర్ రావు ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర యువ మోర్చా కోశాధికారి అంబటి తరుణ్‌రెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అశోక్, మండల అధ్యక్షుడు జంగారెడ్డి, పొట్ట నవీన్, శ్రీధర్, సుదర్శన్, వినయ్, సాయి పాల్గొన్నారు.


క్రీడాకారులతో పీవీ శ్యామ్‌సుందర్ రావు

పలువురికి సన్మానం

మోత్కూరు : మండలంలోని దత్తప్పగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్‌లు, ప్రముఖులను ఆదివారం బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా సన్మానించారు. కార్యక్రమంలో మోత్కూరు పంచాయతీ సమితి మాజీ అధ్యక్షుడు కంచర్ల శంకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు ఆకవరం సువర్ణ పద్మావతి, నర్సయ్య, కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, గ్రామానికి చెందిన ప్రముఖ పరిశోధన ఇంజనీర్ అక్కెనపల్లి వాసుదేవరావు, వికలాంగుల సంస్థ జిల్లా చైర్మన్ కంచర్ల అంజిరెడ్డి తదితరులు ఉన్నారు.

బీసీల సమస్యలు పరిష్కరించాలి


మాట్లాడుతున్న రావుల రాజు

భువనగిరిటౌన్ : బీసీల సమస్యలు పరిష్కరించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రావుల రాజు అన్నారు. ఆదివారం భువనగిరిలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీల సమస్యల పురిష్కరిచాలని డిమాండ్ చేస్తూ నెల 8,9వ తేదీలల్లో ఢిల్లీలో నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలనన్నారు. సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధానకార్యదర్శి ఏశాల అశోక్, పిట్టల బాలరాజు, మాటూరి రమేష్, వేణు, మహేందర్ ఉన్నారు.

ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

రామన్నపేట : చిట్యాల–భువనగిరిరోడ్డు, సుభాష్ రోడ్డు విస్తరణకు రూ. 8.50కోట్లు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండలఅధ్యక్షుడు మందడి ఉదయ్‌రెడ్డి, పట్టణఅధ్యక్షుడు పోతరాజు సాయి, పీఎసీఎస్‌చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కమ్మంపాటి శ్రీనివాస్, కోఆప్సన్‌మెంబర్ ఎండీ ఆమేర్, ఉపసర్పంచ్ పాడిచేటి కిషన్, జహీరాబేగం, లవనం రాధిక, దయాకర్, రమేష్, రమేష్, సంతోష్, ఇనాయతుల్లా, అస్లాంబేగ్ పాల్గొన్నారు.

హాథ్ సే హాథ్ జోడో యాత్రను విజయవంతం చేయాలి

వలిగొండ : హాథ్ సే హాథ్ జోడో యాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియపర్చడానికి చేపట్టనున్న హాత్ సే హాత్ జోడో కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.